క్లుప్తంగా

యాదవ ఉద్యోగ సంక్షేమ సంఘం కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గం

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో ఆదివారం యాదవ ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో గౌరవ అధ్యక్షుడిగా భూమన్న యాదవ్, అధ్యక్షుడిగా బక్కి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా ఎం.లక్ష్మీపతి, కోశాధికారిగా మంచాల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా వెంకన్న, మహేశ్, బాలాజీ, సాయన్నతోపాటు పలువురు సభ్యులుగా ఎన్నికయ్యారు.

నీటి వృథాను అరికట్టరూ..



ట్యాంక్ వద్ద వృథాగా నీరు

కడెం: మండలంలోని రాంపూర్, మైసంపేట్ పునరావాస గ్రామంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద పైపులైన్ దెబ్బతింది. దీంతో నీరంతా వృథాగా పోతోంది. సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా గౌరీ పూజ



పూజలో పాల్గొన్న మహిళలు

ఖానాపూర్: ఆషాఢమాసంలో ఏటా నిర్వహించే గౌరిపూజ ఆదివారం పట్టణంలోని గాయత్రి సంఘ భవనంలో నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు గోరింటాకు సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం గాయత్రి బ్రహ్మణ సంఘం మహిళా కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా చొప్పకట్ల ఉమాదేవి, ప్రదాన కార్యదర్శిగా సరస్వతి శారద, కోశాధికారిగా పెరుమాండ్ల సంగీత ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని శాలువాతో సన్మానించారు. రమాదేవి, అనురాధ, నిఖిత, లహరి, జ్యోతి, వీణ తదితరులున్నారు.

చెక్కు అందజేత




చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

తానూరు: మండలకేంద్రానికి చెందిన ధార్మడ్ గంగాధర్‌కు రూ.60 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఆదివారం తానూరులో బాధితుడికి ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి బాధితుడికి చెక్కు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, నాయకులు పోతారెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

సోన్: మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఉపాధిహామీ పథకం నాలుగో విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సురేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించిన తనిఖీ బృందాలు నిర్వహించిన తుది నివేదికను సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సిబ్బంది హాజరు కావాలని కోరారు.

ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వాలి



మాట్లాడుతున్న శశిరాజ్

నిర్మల్ రూరల్: ప్రభుత్వ ఉపాధ్యాయులకు వెంటనే ఆరోగ్య భద్రతకార్డులు ఇవ్వాలని తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లా ఇన్‌చార్జి గోనెల శశిరాజ్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. 317 జీవో కారణంగా నష్టపోయిన ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా కేటాయింపులు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, రాజేశ్వర్, అశోక్, చంద్రప్రకాశ్ జైస్వాల్, ముత్యం, రాజశేఖర్, అజయ్, అరుణ్, రామ్ నరేశ్, శ్రీనివాస్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ ట్రాన్స్‌ఫార్మర్‌తో ముప్పే..



దస్తురాబాద్: మండలంలోని పేర్కపల్లె గ్రామపంచాయతీ కార్యాలయ సమీపంలో ఓ ఇనుప స్తంభానికి ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. తక్కువ ఎత్తులో ఉండటంతో కాలనీవాసుల తోపాటు మూగజీవాలకు ముప్పు పొంచి ఉంది. విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కాలనీవావాసులు కోరుతున్నారు.

జోరుగా వరి నాట్లు



పంచగుడిలో ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న రైతు

లోకేశ్వరం: మండలంలోని వట్టోలి, పంచగుడి, ధర్మోర, అబ్దుల్లాపూర్, జోహర్‌పూర్ గ్రామాల్లో వరి సాగు పనులు జోరందుకున్నాయి. ఆదివారం ఆయా గ్రామాల్లో పలువురు రైతులు, కూలీలు ట్రాక్టర్‌తో పొలం దున్నుతూ వరినాట్లు వేస్తూ బిజీబిజీగా కన్పించారు.



వట్టోలిలో వరినారు తీసున్న మహిళలు



ధర్మోరలో వరి నాటు వేస్తున్న మహిళలు



ధర్మోరలో పగటిబువ్వ తింటున్న కూలీలు

మద్యం తాగి నడిపితే జైలుకే

భైంసారూరల్: మద్యం తాగి వాహనాలు నడిపే వాహనదారులను జైలుకు పంపిస్తామని సీఐ నైలు అన్నారు. ఆదివారం మండలంలోని దేగాం గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడారు. మైనర్లకు వాహనాలిస్తే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డ్రైవింగ్ చేస్తూ ఫోన్లు మాట్లాడే వారే ఎక్కువగా ప్రమాదాల బారిన పడుతున్నారని.. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. తనిఖీల్లో ఎస్సై శంకర్, సుప్రియ తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

కుంటాల: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై అశోక్ హెచ్చరించారు. ఆదివారం కుంటాలలో వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలు నడుపుతున్న పలువురు మైనర్లను గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సిబ్బంది శంకర్ పటేల్ తదితరులు ఉన్నారు.



భైంసారూరల్: అవగాహన కల్పిస్తున్న సీఐ నైలు

ముగ్గురు మైనర్లకు కౌన్సెలింగ్

నర్సాపూర్(జి): మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై గణేశ్ తెలిపారు. మండలకేంద్రంలో ఆదివారం పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడిన ముగ్గురు మైనర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేశారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

భైంసాటౌన్: రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ముధోల్ ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ అన్నారు. ఆదివారం పట్టణంలోని తన క్యాంపు క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 135 మందికి రూ.42లక్షల విలువైన చెక్కులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. సీఎం సహాయనిధి కోసం నేరుగా తన క్యాంపు కార్యాలయానికే రావాలని సూచించారు. ఇందు కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. 18 నెలల్లో 3వేల మందికి రూ.10కోట్ల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులు అందించినట్లు వెల్లడించారు. ఇందుకుగాను సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన గోడపురం సునీత, తేలు నవీన్, ముత్యంపేట సాయవ్వ, దినేశ్‌కుమార్‌కు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఆదివారం కుంటాలలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రామారావు పటేల్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గజ్జారాం, బీజేపీ మండల కన్వీనర్ పసుల నవీన్, నాయకులు జీవి రమణారావు, పి.వెంగళరావు, కల్యాణ్ గజేందర్, జక్కుల గజేందర్, దత్తురాం పటేల్, సోమ సత్తయ్య, దోనిగామ రాజు, బోగ గోవర్ధన్, కుబీర్ రాజన్న తదితరులున్నారు.



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే పి. రామారావు పటేల్

బోనమెత్తి.. నైవేద్యం సమర్పించి..



బోనాలతో ఆలయానికి వెళ్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్, భక్తులు

కుంటాల: ఆషాఢమాసంలో ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ గ్రామదేవతలకు బోనాలను నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీ. మండలకేంద్రంలో ఎనిమిదేళ్లుగా బోనాల పండుగ నిర్వహిస్తున్నారు. కుంటాల మహాలక్ష్మీ అమ్మవారి ఆలయ 18వ వార్షికోత్సవం సందర్భంగా మహిళలు బెల్లం అన్నం(నైవేద్యం) బోనాలను ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి అమ్మవార్లకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై బోనమెత్తారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీవో శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ అప్క గజ్జారాం, నాయకులు జీవి రమణారావు, బీజేపీ మండల కన్వీనర్ పసుల నవీన్, రమేశ్‌గౌడ్ వెంగళరావు, కల్యాణ్ గజేందర్, జక్కుల గజేందర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో అభిషేకం

లక్ష్మణచాంద: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం గ్రామదేవతలకు బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ఈసందర్భంగా సమీపంలోని గోదావరి జలాలను తీసుకొచ్చి ప్రతిమలకు అభిషేకం చేశారు. ఇంటిల్లిపాది, పాడిపంటలు బాగుండాలని మొక్కుకున్నారు.



గోదావరి జలాలను తీసుకెళ్తున్న గ్రామస్తులు

ఆస్ట్రేలియా నుంచి వచ్చా..



నేను కుంటాల ఆడపడుచును. ఆస్ట్రేలియాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాను. బోనాలకు రావాలనిమా కుటుంబసభ్యులు చెప్పడంతో పుట్టింటికి వచ్చా. అమ్మవారికి బోనం సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నా

– మనస్విని, కుంటాల

అందరూ బాగుండాలని..



ఆషాఢ బోనాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. నేను హైదరాబాద్ నుంచి వచ్చా. ఎక్కడున్నా ప్రతి సంవత్సరం కుంటాలకు వచ్చి అందరూ బాగుండాలని బోనాలను నైవేద్యంగా అమ్మవార్లకు సమర్పిస్తాం.

– గొడిసెల శ్రీలత, హైదరాబాద్

సన్మానం

సోన్: మండలంలోని న్యూవెల్మల్ బొప్పారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం విశ్రాంత ఉద్యోగులను గ్రామ ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఇటీవల రిటైరైన ఖానాపూర్ ఎంఈఓ అంకం ప్రేమ్‌సాగర్, తపాలాశాఖకు చెందిన రహీమొద్దీన్‌ను న్యూ వెల్మల్ ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గంగాధర్, పెంట దత్తాద్రి, రాజేశ్వర్, నారాయణ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న సభ్యులు

కేజ్‌వీల్స్‌తో రోడ్లు ఛిద్రం

- కంకర తేలి, గుంతలు ఏర్పడుతున్న వైనం
- వృథాగా ప్రజాధనం
- పట్టించుకోని అధికారులు
- వాహనదారులకు తప్పని తిప్పలు



నర్సాపూర్‌లో ప్రత్యేక ట్రాలీపై కేజ్‌వీల్ ట్రాక్టర్‌ను తీసుకెళ్తున్న రైతు



లోకేశ్వరంలో పట్టీలు బిగించుకుని రోడ్డుపై వెళ్తున్న కేజ్‌వీల్ ట్రాక్టర్

లోకేశ్వరం: గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కోసం ప్రభుత్వం రూ.వందల కోట్లు వెచ్చిస్తున్నా.. ఫలితం ఉండటం లేదు. రెండేళ్ల గడవక ముందే రహదారులు నరకదారులుగా మారుతున్నాయి. కేజ్‌వీల్స్‌తో కూడిన ట్రాక్టర్లు యథేచ్ఛగా రోడ్లపై తిరగుతుండటమే ఇందుకు కారణం. వరిపొలాల సాగు సమయంలో వానాకాలం, యాసంగి సీజన్లలో కేజ్‌వీల్స్‌తో కూడిన ట్రాక్టర్లు నడుపుతుండటంతో రోడ్లు కొన్ని నెలలకే ధ్వంసమవుతున్నాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

ధ్వంసమవుతున్న రోడ్లు..

లోకేశ్వరం–దేగాం, లోకేశ్వరం–నందిపేట్, నిర్మల్–భైంసా 61వ నంబర్ జాతీయ రహదారితోపాటు డబుల్ రోడ్లు, లింక్ రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులకు ప్రభుత్వం సుమారు రూ.వంద కోట్లు కేటాయిస్తోంది. కొన్ని మార్గాల్లో పనులు పూర్తవగా.. మరికొన్ని చోట్ల డబుల్ రోడ్లు, లింక్ రోడ్ల పనులు జరుగుతున్నాయి. వీటిపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు విచ్చలవిడిగా తిరుగుతుండడంతో రోడ్ల మధ్య పగుళ్లు ఏర్పడి దెబ్బతిన్నాయి. మరికొన్ని మార్గాల్లో కంకర తేలుతుండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. 15 ఏళ్లు మన్నికగా ఉండాల్సిన రోడ్లు.. కేవలం ఒకటి, రెండేళ్లకే ధ్వంసమై గుంతలు, పగుళ్లు బారుతున్నాయి.

పట్టించుకోని అధికారులు..

కేజ్‌వీల్స్‌తో కూడిన ట్రాక్టర్లు రోడ్లపై రాకుండా చర్యలు తీసుకోవాలని కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై ఎన్‌హెచ్, ఆర్అండ్‌బీ, పీఆర్, పోలీసులు, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

రోడ్లను కాపాడుకోవాలి



ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం రూ.కోట్లతో నిర్మించే రహదారులపై కేజ్ వీల్స్‌తో కూడిన ట్రాక్టర్లను నడిపితే రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. రహదారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉంది.

– గంటగారి రమణారెడ్డి, అబ్దుల్లాపూర్

అందరూ సహకరించాలి



కేజ్‌వీల్స్ ట్రాక్టర్లను తారురోడ్లపై నడిపితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం. బీటీ రోడ్లపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్ నడిపితే ట్రాక్టర్‌ను సీజ్ చేసి జరిమానా వేయిస్తాం. రహదారి భద్రతకు అందరూ సహరించాలి.

– సుశీల్, ఆర్అండ్‌బీ డీఈ, నిర్మల్

చర్యలు తీసుకుంటాం



రోడ్లపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్లను నడిపితే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటాం. కేజ్ వీల్స్‌కు పట్టీలు వేసి ఉపయోగించాలి. కేజ్‌వీల్స్ ట్రాక్టర్లను రోడ్లపై నడపొద్దని గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం.

– అశోక్, లోకేశ్వరం ఎస్సై

కేబినెట్ ఆమోదంపై హర్షం



ఖానాపూర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఖానాపూర్: 42శాతం బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి తోపాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణరావు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ మజీద్, చిన్నం సత్యం, కావలి సంతోశ్, షబ్బీర్‌పాషా, శ్రీనివాస్‌రెడ్డి, సలీమ్‌ఖాన్, షౌకత్‌పాషా, శ్యామ్, శంకర్, చరణ్, తారాబాయి, రవి, మీర్జా బేగ్, శేషాద్రి, నారాయణ, సజ్జు, షారు, రమేశ్, గంగాధర్ తదితరులున్నారు.

కడెం: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం దేశంలోనే చారిత్రక నిర్ణయమని ఏఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్ అన్నారు. రిజర్వేషన్ల ఆమోదంపై కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం కడెంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణరావు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు మల్లేశ్, సతీశ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, వాజీద్, గంగన్న, చిన్నయ్య బబ్లూ, లచ్చన్న, రహీం, గంగారాజం, రాజు తదితరులున్నారు.

'మాజీలు ప్రజా తీర్పును గౌరవించాలి'

భైంసాటౌన్: మాజీ ఎమ్మెల్యేలు ప్రజాతీర్పును గౌరవించాలని పలువురు బీజేపీ మండలాధ్యక్షులు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం మాట్లాడారు. ముధోల్ నియోజకవర్గ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో పవార్ రామారావు పటేల్‌ను ఎమ్మెల్యేగా ఎన్నుకోవడంతో ఆయన నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి పనులు చేపట్టని మాజీ ఎమ్మెల్యే, ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి నియోజకవర్గానికి తానే అన్ని నిధులు తెస్తున్నానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది ప్రజాతీర్పును అపహస్యం చేయడమేనని.. ప్రజాసంక్షేమం కోసం పాటు పడుతున్న ఎమ్మెల్యేను విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు లక్ష్మారెడ్డి, నవీన్, సుష్మారెడ్డి, బెల్‌తరోడా మాజీ సర్పంచ్ సాయినాథ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మల్లేశ్, నాయకులు పండిత్ రావ్, భోజన్న, సుదర్శన్, నియోజకవర్గ కోకన్వీనర్ సుమన్ తదితరులున్నారు.

పేద కుటుంబానికి సాయం

కడెం: మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు బండపెల్లి బుజ్జిబాబు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని లచ్చవ్వ ఫౌండేషన్ చైర్మన్ కుర్ర గంగాధర్(డజ్జు)యాదవ్ పరామర్శించారు. ఈసందర్భంగా రూ.ఐదువేలను ఆర్థికసాయంగా అందించారు. పిల్లల చదువులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దీపక్, గోపి, కిట్టు, రాజన్న, బొల్లేశ్, మేషక్ తదితరులున్నారు.



సాయం అందిస్తున్న చైర్మన్ గంగాధర్

అంతా బురదమయం

కుంటాల: చిన్నపాటి వర్షాలకే మండలకేంద్రంలోని రైతువేదిక, పీఏసీఎస్ కార్యాలయం ఎదుట వర్షపు నీరు నిలుస్తుండటంతో ఆవరణ బురదమయంగా మారుతోంది. దీంతో పనుల నిమిత్తం, ఎరువుల కోసం ఇక్కడకు వచ్చే రైతులు నానా తంటాలు పడుతున్నారు. అధికారులు స్పందించి ఆవరణలో మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



జయతుదేవుని విగ్రహ ప్రతిష్ఠాపన

సారంగపూర్: మండలంలోని ఇప్పచెల్లిమలో ఆదివాసీల ఆరాధ్యదైవం జయతుదేవుని ఆలయంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. బీజేపీ మండల అధ్యక్షుడు కాల్వ నరేష్ నాయకులు, భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గంగారెడ్డి, చెన్న రాజేశ్వర్, సామల వీరయ్య, రాథోడ్ నారాయణ, నర్సయ్య, విలాస్, తిరుమలచారి, గ్రామపెద్దలు తదితరులు ఉన్నారు.

వాహనం పట్టివేత

ఖానాపూర్: భజరంగ్‌దళ్ నాయకుల సమాచారం మేరకు అక్రమంగా గోవును తరలిస్తున్న వాహనాన్ని పట్టణంలోని అంబేడ్కర్‌నగర్ శివారులో ఆదివారం పట్టుకున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలి పారు. కేసు నమోదు చేసి ఆవును గోశాలకు తరలించినట్లు ఎస్సై వివరించారు. తాళ్ల భూమేశ్‌గౌడ్, రాజశేఖర్, లోకేశ్, సాయిప్రణీత్, ప్రతాప్, విన్ను, యోగేశ్, వినోద్ తదితరులున్నారు.